# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం । 20 । మే । 2025 । పేజీలు: 2

## కారుణ్య నియామకాలు

**ఇద్దరికి ఉద్యోగ ఉత్తర్వులు అందజేత**



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 19 కారుణ్య నియామకాల ద్వారా బాధిత కుటుంబాలకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ అండగా నిలిచింది. రెండు నెలల క్రితం విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుళ్లు వడ్ల రవి, రమేష్ మృతి చెందారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రాజేష్ చంద్ర మృతుల కుటుంబాలకు చెందిన ఇద్దరికి నియామక పత్రాలను అందజేశారు.

# ఆర్మూర్ మున్సిపల్‌లో ఆగని కబ్జాల పర్వం




**అధికారం లేకున్నా అంతా మా ఇష్టం**

**ఇరిగేషన్ స్థలం ఇతర సర్వే నంబర్ తో రిజిస్ట్రేషన్**

**కోట్ల విలువ చేసే ఇరిగేషన్ స్థలాలు మాయం**

**ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అర్గుల్ సురేష్**

**ఆర్మూర్, మే 20 ఆర్ సి( ప్రజా జ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శివారులోని ఇరిగేషన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నెంబర్82/2/1లో నిజాంసాగర్ కాలం నాటి మెయిన్ కెనాల్ మామిడిపల్లి నుండి ప్రారంభమై పెర్కిట్ లోని ఎం జె హాస్పిటల్ ప్రక్కన నుండి రోడ్డు దాటి విజేత అపార్ట్మెంట్ ప్రక్కన నుండి వెళ్లి పెర్కిట్ లోని కోటార్ మూర్ చెరువును నింపుతూ రైతులకు నీటిని అందించేది ఇట్టి కెనాల్ భూమిని ఓ మాజీ ప్రజా ప్రతినిధి బంధువులు ఆక్రమించుకొని ఎక్కడో ఉన్న సర్వే నంబర్లను తీసుకుని ఇక్కడ ఇరిగేషన్ స్థలాన్ని ప్లాట్లుగా మార్చి ఇతరులకు అమ్ముకొని రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కబ్జా చేయడమే కాకుండా అక్రమ కట్టడాలు కట్టి అక్కడ అనుమతులు లేని బోర్ వేసి బోర్ పంపు కు అక్రమ కనెక్షన్ కూడా విద్యుత్ అధికారుల నుండి తీసుకున్నారు.ఇట్టి విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కలెక్టర్ కు వివరించారు.బఫర్ జోన్ లో ఉన్న స్థలంలో బోరు కనెక్షన్ ఎలా ఇస్తారని ..మిగతా 2లో



# ఆపరేషన్ సిందూర్ తిరంగా ర్యాలీ

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 19: కామారెడ్డి ఆపరేషన్ సిందూర్‌ను భారీ విజయవంతం చేయడానికి భూమిపై, గాలిలో మరియు సముద్రంలో ధైర్యంగా పోరాడిన మన సైనికుల ధైర్యసాహసాలను గౌరవించేందుకు కామారెడ్డి ప్రజలు నేడు కామారెడ్డి పట్టణంలో తిరంగయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ తిరంగా యాత్ర గాంధీ గంజ నుండి ప్రారంభమై జె పి ఎల్ రోడ్డు, మాయ బజార్, సిరిసిల్ల రోడ్డు, స్టేషన్ రోడ్డు, కమాన్ మీదుగా నిజాం సాగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది

## కనుల పండువగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**

నాగిరెడ్డిపేట్,మే19(ప్రజాజ్యోతి): శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనను కనుల పండువగా నిర్వహించారు.నాగిరెడ్డిపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లిని ఆలయంలో సోమవారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి మాజీ శాసన సభ్యులు జాజాల సురేందర్ పాల్గొని ప్రత్యేక ప్రజలు నిర్వహించారు.అమ్మవారి విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్ఠానంతరం,పూర్ణహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,నాయకులు దుర్గారెడ్డి,హన్మంత్ రెడ్డి,రాజిరెడ్డి,యాదగిరి,ఫరీద్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ మున్సిపల్‌లో ఆగని కబ్జాల పర్వం

**మొదటి పేజీ తరువాయి...**

ఏఈ అడగగా నీ దిక్కున్న చోట చెప్పుకో అని దురుసుగా సమాధానమిచ్చారు. కోట్ల విలువచేసే భూమిని ప్రభుత్వ అధికారులు కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

### అక్రమ కట్టడాల పై బల్దియా బాస్ చర్యలేవి ?

నోటీసులు ఇచ్చి జరిమానాలు వేయాలి

ఆర్మూర్ మున్సిపల్ బాస్ అక్రమనిర్మాణాలను ఆపడం లేదని ఆర్మూర్ లో పుకార్లు షికార్లు కొడుతున్నాయి అక్రమ కట్టడాల వైపు చూడకుండా మున్సిపల్ కు రావలసిన అదయానికి గండి కొడుతున్న పట్టింపు లేదా? చూద్దాంలే చేద్దాంలే అనడమే తప్ప చర్యలు మాత్రం శూన్యం అనే విమర్శలు వినిపిస్తున్నాయి హౌసింగ్ బోర్డ్ కాంపౌండ్ వాల్ కట్టడంలో మౌనంగా ఉన్నారనే వదంతులు వినిపిస్తున్నాయి అక్రమ నిర్మాణాలు ఎన్నో జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూడకుండా కడుపులోని సల్ల కదలకుండా తన ఛాంబర్ లోనే ఉంటూ ఫిర్యాదు వస్తేనే తప్ప అక్రమ కట్టడాల వైపు వెళ్లే పరిస్థితి అయింతే కనిపించడంలేదు అనీ పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.టీఎస్ బిపాస్ పర్మిషన్ లేని భవంతులు నిర్మాణంలో ఉన్నప్పటికీ వాటి వైపు మున్సిపల్ సిబ్బంది గాని బల్దియా బాస్ గాని చూడలేరు.జరిమానాలు విధించలేరు.మౌనం వెనక ఆంతర్యంఏమిటో అని పట్టణ ప్రజలు విస్మయం చెందుతున్నారు.



### అక్రమ కట్టడాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం ఉంది

ప్రభుత్వ యంత్రాంగాలైన ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖ రెవెన్యూ మున్సిపల్, పోలీస్ శాఖ,కలిసి పనిచేస్తేనే అక్రమ కట్టడాలను నిర్మూలించవచ్చు ఆర్మూర్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల ను ఎన్ఫోర్స్మెంట్ కమిటీ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని రాబట్టాలి అక్రమ కట్టడాల పై ఇన్ఫోర్స్మెంట్ టీం చర్యలు తీసుకోక తప్పదు



## సబ్సిడీతో జీలుగ (పచ్చి రొట్టె) విత్తనాలు రైతులకు పంపిణీ

**బాల్కొండ ఆర్ సి మే 19 ప్రజా జ్యోతి** నిజమాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ముచ్కూర్ సొసైటీ గోధం వద్ద సొసైటీ అధ్యక్షులు బంగ్లా దేవేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన 50% సబ్సిడీతో జీలుగ(పచ్చి రొట్టె)విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు బూరెడ్డి గంగారెడ్డి ,ఏ ఈవో అరవింద్ , కాంగ్రెస్ నాయకులు కొరడి రాజు, బురెడ్డి సంతోషం, కొరడి లింబాద్రి, మరియు సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## భర్త క్షణికావేశానికి బలైన భార్య



**ఆర్మూర్, మే 19 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణం పెద్ద బజార్ కాలనీలో కిరాయికి ఉంటున్న నవీపేట్ మండలం షాటాపూర్ గ్రామానికి చెందిన గంగారెడ్డి, కొంతకాలంగా మెట్‌పల్లికి చెందిన భార్య అంజలితో కలిసి ఆర్మూర్‌లో అద్దె గృహంలో నివాసం ఉంటున్నారు.కుటుంబ కలహాలు భార్యపై అనుమానంతో ఆవేశపరితుడైన భర్త ఆమె గొంతు కోసి హత్య చేశాడు విషయం తెలిసిన పోలీసులు హత్య జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని భర్తను అదుపులోకి తీసుకొని కేసును దర్యాప్తు జరుపుతున్నట్లు ఆర్మూర్ టౌన్ సిఐ సత్యనారాయణ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర భాగ్యనగర అర్చక పురోహిత సంఘం

### ఉమ్మడి నిజామాబాద్ నూతన అధ్యక్షులు జోషి శ్రీనాథ్



**బాల్కొండ ఆర్ సి మే 19 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ముచ్కూర్ గ్రామ పురోహితులు జోషి శ్రీనాథ్ నిజామాబాద్ జిల్లా ఉన్నటువంటి ప్రైవేట్ ఆలయాల ధర్మకర్తలకి గాని ఆలయ అర్చకులు గాని విన్నపం దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికై ధూప దీప నైవేద్య పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగినది దానికి ఈనెల 25వ తేదీన చివరి తేదీగా ఎండోమెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు తేదీని ప్రకటించారు ఈ తేదీలోపుగా మీ మీ ఆలయాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోబడి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే నెలకు పదివేల రూపాయల వారు అందజేయడం జరుగుతుంది కావున మీరందరూ కూడా ఈ యొక్క దేవాదాయ ధర్మాదాయ శాఖ ధూపదీప నైవిద్య పథకానికి పరితగతిన అప్లై చేసుకోవాల్సిందిగా మా భారతీయ భాగ్యనగర అర్చక పురోహిత సంఘం నిజామాబాద్ జిల్లా తరపున మీ అందరిని కోరడం జరుగుతుంది ఇతర వివరాలకి జోషి శ్రీనాథ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుల వారిని ఈ నెంబర్లలో 99484 12302 సంప్రదించగలరు



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు భూమిపూజ

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ముచ్కూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, పేదల కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పథకం ముచ్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు భూమిపూజ,ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ,సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.



## ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభం

ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మార్కింగ్ చేసి ప్రారంభించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, ఆర్మూరు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారికి గుత్ప గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. గుత్ప గ్రామంలో నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయించినందుకు గ్రామ ప్రజలందరూ సంతోషంతో వినయ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆన్ఎస్ యూఐ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు శశి కుమార్ జితెంధర్ భూమేశ్వర్ పోషన్న అశోక్ సాల్ మాన్ రాజ్ ప్రసాద్ సంజీవ్ గంగాధర్ నరేష్ నాగు నవీన్ గ్రామ పంచాయతీ సెక్రెట్రీ మరియు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన తొర్లికొండ గ్రామ క్రీడాకారులు

**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి** గత నెల 18న జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడ మైదానంలో జరిగిన జూనియర్ సాఫ్ట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక లో తొర్లికొండ గ్రామ క్రీడాకారులు భానోత్ రాజు, సింగారం నాగసూర్య, కొయ్యల విగ్నేష్ మరియు తాళ్ల సిద్ధార్థ లు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఈనెల 19 నుండి 21 వరకు టీజీఆర్ఎస్ తూప్రాన్ పాఠశాల క్రీడామైదానం, మెదక్ జిల్లాలో జరుగుతున్న 11వ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. రాష్ట్ర పోటీలలో పాల్గొంటున్న తొర్లికొండ గ్రామ క్రీడాకారులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ మరియు తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బొజ్జ సంజీవ్ గౌడ్, ఈర్ల భూమేష్, కుడాల వినోద్, సాయిరెడ్డి, నల్లా గంగారెడ్డి తదితరులు అభినందించారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



**ఎల్లారెడ్డి మే-19(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన గుసక సిద్ధిరాములు కూలి పని చేసుకుని జీవిస్తాడు ఈనెల 17వ తేదీన ఉదయం 6:30 గంటలకు ఇంట్లో కూలి పనికి బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కోసం తన కుటుంబ సభ్యులు వెతకగా తన ఆచూకీ ఎక్కడ లభించకపోవడంతో అతని భార్య అయిన గూస్క దుర్గావేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.